ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 25.07.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర బడ్జెట్ పై లోక్ సభలో ఈరోజు చర్చను పునరుద్ధరించారు. బడ్జెట్ లో పలు రాష్ట్రాలకు అన్యాయం జరిగిందని విపక్ష పార్టీలు ఆరోపించాయి.
2. సుప్రీంకోర్టు ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగానికి లోక్ అదాలత్ లు, ప్రజా కోర్టులు వెన్నెముక వంటివని సుప్రీంకోర్టు న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా అన్నారు.
3. భారత జాతీయ ప్రధాన రహదారుల సాధికార సంస్థ ద్వారా 9 వేల 860 కిలోమీటర్ల పొడవైన ఐదు ఎక్స్ ప్రెస్ వేలు, 22 యాక్సెస్ కంట్రోల్డ్ హైవేలను గ్రీన్‌ఫీల్డ్ కారిడార్లుగా తీసుకున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలియజేశారు.
4. ఆసియాన్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే విదేశాంగ మంత్రుల సమావేశాల్లో పాల్గొనేందుకు విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ మూడు రోజుల పర్యటనకై లావోస్‌లోని వియంటియాన్ చేరుకున్నారు.

------

## REV EVE LS BUDGET DISCUSSION

కేంద్ర బడ్జెట్ పై లోక్ సభలో ఈరోజు చర్చను పునరుద్ధరించారు. ఈ చర్చలో పాల్గొంటూ కాంగ్రెస్ సభ్యుడు చరణ్ జిత్ సింగ్ ఛానీ ఈ బడ్జెట్ ప్రజలను నిరుత్సాహపరిచిందని తెలిపారు. పార్లమెంట్ భవనంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని వేరే చోటుకు తరలించడం సరైన

పని కాదని విమర్శించారు. బడ్జెట్ లో పంజాబ్ కు సవతి తల్లి ప్రేమ చూపారని ఆరోపించారు. పంజాబ్ వరదలకు దెబ్బ తిన్న ప్రజలకు ఈ బడ్జెట్ లో ఒరిగింది ఏమీ లేదని ఆయన అన్నారు. ప్రభుత్వాన్ని కాపాడేందుకు ఈ బడ్జెట్ ను ప్రవేశపెట్టారని విమర్శించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం - MGREGA వేతనాలను ప్రభుత్వం పెంచలేదని ఛాని అన్నారు. సభలో కాంగ్రెస్ ఎంపీలు, అధికార పక్ష సభ్యుల మధ్య వాగ్వివాదం జరిగింది.

కాగా ఎన్‌సిపికి చెందిన సునీల్ తట్కరే బడ్జెట్‌పై పక్షపాత ఆరోపణలను తిప్పికొడుతూ, మహారాష్ట్రలో అత్యధిక అభివృద్ధి ఎన్‌డిఎ హయాంలో జరిగిందని అన్నారు. ప్రభుత్వం చేసిన మంచి పనులను విపక్ష సభ్యులు సైతం పొగడటం ఆనవాయితీగా వస్తున్నదని, అయితే ఈసారి బడ్జెట్‌పై విమర్శించాలనే ఉద్దేశంతోనే విపక్షాలు ఈ విమర్శలు చేస్తున్నాయన్నారు.

బడ్జెట్‌ను కాపీ పేస్ట్ బడ్జెట్‌గా పేర్కొంటూ TMC ఎంపీ సౌగత్ రాయ్, ఇది ఇటీవలి కాలంలో వచ్చిన అత్యంత పక్షపాత పూరిత బడ్జెట్ అని ఆరోపించారు. బడ్జెట్‌లోని అనేక అంశాలు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో నుండి తస్కరించబడ్డాయని అంటూ, విద్యార్థులకు ప్రకటించిన విద్యా రుణ పథకం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ పథకానికి ఖచ్చితమైన నకలు అని ఆయన ఆరోపించారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం బకాయిలను కేంద్ర ప్రభుత్వం నిలిపివేయడాన్ని కూడా ఆయన ప్రశ్నించారు.

బీజేపీకి చెందిన బైజయంత్ పాండా కేంద్ర బడ్జెట్‌ను చారిత్రాత్మక బడ్జెట్ గా అభివర్ణించారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్ళడానికి అవసరమైన సంస్కరణలను పరిష్కరించడంలో బడ్జెట్ విస్తృతమైన లోతైన బడ్జెట్ అని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ స్థిరంగా కొనసాగుతోందని బైజయంత్ పాండా అన్నారు. దేశంలోని యువతకు ఉపాధి అవకాశాలను ఈ బడ్జెట్ లో నిరాకరించారని కాంగ్రెస్‌కు చెందిన హైబీ ఈడెన్ ఆరోపించారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ బడ్జెట్‌ను పెంచలేదని ఆయన పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌పై చర్చ జరుగుతోంది.

- ఎన్ ఎస్ డి

**RS-JUDGES**

గత 10 సంవత్సరాలలో హై కోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 906 నుంచి 1114 కు పెరిగిందని ప్రభుత్వం ఈరోజు రాజ్యసభలో చెప్పింది. న్యాయశాఖ మంత్రి అర్జున్ రాం మేఘ్వాల్ సభలో లిఖిత పూర్వక సమాధానం చెబుతూ – భారత రాజ్యాంగం ప్రకారం సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు నియామకాలు జరుగుతున్నాయని అన్నారు. రాజ్యాంగం వ్యక్తుల కులం, మతం ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించదని అన్నారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసినవారిని మాత్రమే జడ్జీలుగా నియమిస్తారని అర్జున్ రాం మేఘ్వాల్ చెప్పారు.

- ఎస్ ఎస్ డి

**SC-LOK ADALAT**

సుప్రీంకోర్టు ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగానికి - లోక్ అదాలత్‌లు, ప్రజా కోర్టులు వెన్నెముక వంటివని - సుప్రీంకోర్టు న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా అన్నారు. సాధారణంగా న్యాయస్థానం వెలుపల వివాదాలను పరిష్కరించడంలో - లోక్ అదాలత్‌లు కీలక పాత్ర పోషిస్తాయని న్యాయమూర్తి ఖన్నా అన్నారు. ఆయన ఆకాశవాణికి ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఈ నెల 29 నుండి వచ్చే నెల 3 వరకు జరగబోయే ప్రత్యేక లోక్ అదాలత్‌లో పాల్గొనవలసిందిగా కక్షిదారులను కోరారు. సుప్రీంకోర్టు - మారుమూల ప్రాంతాల్లో నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్‌లో వీడియో కాన్ఫరెన్సింగ్ సౌకర్యం కూడా ప్రవేశపెడతామని జస్టిస్ ఖన్నా తెలియచేశారు.

- ఎస్ ఎస్ డి

**RS-NUCLEAR**

15 వేల 3 వందల మెగావాట్ల సామర్థ్యం గల 21 అణు రియాక్టర్లు వివిధ దశలలో అమలులో ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. రాజ్యసభలో లిఖిత పూర్వక సమాధానం చెబుతూ – ప్రధానమంత్రి కార్యాలయంలో సహాయమంత్రి డాక్టర్ జె.జితేంద్ర సింగ్ – దేశంలో 24 అణుశక్తి

రియాక్టర్లుండగా ప్రస్తుత స్థాపిత అణు విద్యుత్ సామర్థ్యం 8 వేల 180 మెగావాట్లుగా ఉందని వివరించారు. ఈ సామర్థ్యం 2031-32 నాటికి 22 వేల 480 మెగావాట్లకు పెరగనుందని అన్నారు. ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ 2013-14లో స్థాపిత అణుశక్తి సామర్థ్యం 4 వేల 780 మెగావాట్లుగా ఉందని అన్నారు. 2013-14 లో ఉన్న 34 వేల 228 మిలియన్ యూనిట్ల అణు విద్యుత్ ఉత్పత్తి 2023-24 సంవత్సరంలో 47 వేల 971 మిలియన్లకు పెరిగిందని చెప్పారు.

- **ఎస్ ఎస్ డి**

## LS-GADKARI NH

భారత జాతీయ ప్రధాన రహదారుల సాధికార సంస్థ - NHAI ద్వారా మొత్తం తొమ్మిది వేల 860 కిలోమీటర్ల పొడవు కలిగిన ఐదు ఎక్స్ ప్రెస్‌వేలు, 22 యాక్సెస్ కంట్రోల్డ్ హైవేలను గ్రీన్‌ఫీల్డ్ కారిడార్లుగా తీసుకున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా , రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలియజేశారు. ఈరోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం చెబుతూ గడ్కరీ - ఎక్స్ ప్రెస్‌వేలు, యాక్సెస్ కంట్రోల్డ్ హైవేల ప్రాజెక్ట్ వ్యయం నాలుగు లక్షల 19 వేల 130 కోట్ల రూపాయలుగా ఉందన్నారు. 2022-23లో 969 కిలోమీటర్ల నేషనల్ హైవే ప్రాజెక్టులు, 2023-24లో 612 కిలోమీటర్లు మంజూరు చేశామని చెప్పారు. కొత్త జాతీయ రహదారి ప్రాజెక్టుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేసేందుకు తమ మంత్రిత్వ శాఖ అన్ని ప్రయత్నాలు చేస్తోందని మంత్రి తెలిపారు. అవసరమైన అనుమతులు, ఆమోదాల కోసం వివిధ స్థాయిలలో సంబంధిత భాగస్వాములతో నిరంతరం సమావేశాలు జరుగుతాయని గడ్కరీ చెప్పారు.

- ఎస్ ఎస్ డి

## REV. JAISHANKAR-LAOS VISIT

ఆసియాన్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే విదేశాంగ మంత్రుల సమావేశాల్లో పాల్గొనేందుకు విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ మూడు రోజుల పర్యటనకై లావోస్‌లోని వియంటియాన్

చేరుకున్నారు. భారతదేశపు యాక్ట్ ఈస్ట్ విధానం దశాబ్ద కాలం ముగించుకున్న సందర్భాన్ని గుర్తించినందున, ఆసియాన్‌తో భారతదేశ సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి తాను ఎదురుచూస్తున్నట్లు డాక్టర్ జైశంకర్ సామాజిక మాధ్యమంలో తెలిపారు. వియంటైన్‌లో ఆసియాన్-సంబంధిత సమావేశాల సమయంలో విదేశాంగ మంత్రి ఇతర దేశాలకు చెందిన తన సహచరులతో ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహించాలని భావిస్తున్నారు.

- ఎన్ ఎస్ డి

## RAJNATH DOVAL – VIETNAM

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు కొత్త ఢిల్లీలోని వియత్నాం రాయబార కార్యాలయాన్ని సందర్శించి గత వారం 80 ఏళ్ల వయసులో హనోయిలో కన్నుమూసిన వియత్నాం కమ్యూనిస్ట్ పార్టీ సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి నుగుయెన్ ఫు ట్రోంగ్‌కు నివాళులర్పించారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ హనోయిలో నుగుయెన్ ఫు ట్రోంగ్ అధికారిక అంత్యక్రియలకు హాజరయ్యారు. వియత్నాం అధ్యక్షుడు లామ్ కు, ప్రధాన మంత్రి ఫామ్ మిన్ చిన్హ్ కు దివంగత నేత కుటుంబ సభ్యులకు రాజ్ నాధ్ సింగ్ వ్యక్తిగతంగాను, భారతదేశపు తరఫున సంతాపాన్ని తెలియజేశారు.

- ఎన్ ఎస్ డి

### LS-UDYAM

2020 జులై 1 నుంచి 18 కోట్లకు పైగా ఉపాధి కలిగిన దాదాపు రెండు కోట్ల 77 లక్షల సంస్థలు ఉద్యమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్నాయని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి జితన్ రామ్ మాంఝీ ఈరోజు లోక్‌సభకు తెలియజేశారు. మూడు లక్షల మందికి పైగా ఉపాధి ఉన్న సంస్థలు అనేక కారణాల వల్ల అదే కాలంలో పోర్టల్‌లో నమోదు పోగొట్టుకోవడమో లేక మూసివేయబడడమో జరిగిందని వివరించారు.

- ఎన్ ఎస్ డి

**NEET- UG RESULT**

సవరించిన నీట్ యూజీ 2024 ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ NTA ఈ రోజు విడుదల చేసింది. ప్రశ్నపత్రంలోని వివాదాస్పదమైన ఫిజిక్స్ ప్రశ్నకు సరైన సమాధానాన్ని పరిగణనలోకి తీసుకుని సవరించిన ఈ ఫలితాలను విడుదల చేశారు. ఐఐటీ ఢిల్లీకి చెందిన నిపుణుల కమిటీ ప్రశ్నకు ఇచ్చిన నాలుగు ఆప్షన్లలోని నాలుగో ఆప్షన్ సరైన సమాధానమని సూచించింది. విద్యార్థులు సవరించిన ఫలితాలను NTA అధికారిక వెబ్సైట్లో సరిచూసుకోవచ్చు. నీట్ యూజీ పరీక్షలో వివాదాస్పద ప్రశ్నకు రెండు సరైన సమాధానాలను NTA సూచించడంతో ఐఐటీ డిల్లీకి చెందిన నిపుణుల బృందాన్ని వివాదాస్పద ప్రశ్నకు సరైన సమాధానం సూచించాల్సిందిగా సుప్రీంకోర్టు కోరిన సంగతి తెలిసిందే. నీట్ యూజీ 2024 పరీక్షను రద్దు చేసి మరోసారి నిర్వహించాలన్న పిటిషన్లను అపెక్స్ కోర్టు డిస్మిస్ చేసింది.

- ఎన్ ఎస్ డి

**OLYMPICS-ARCHERY**

పారిస్ ఒలింపిక్ క్రీడలు ప్రారంభం కావడానికి ఒకరోజు ముందే భారత్ శుభారంభం చేసింది. మహిళల విలువిద్య బృందం విభాగంలో భారత జట్టు నాలుగో స్థానంలో నిలిచి క్వార్టర్ ఫైనల్స్ కు అర్హత సాధించింది. ఈ విభాగంలో భారత జట్టు 1983 పాయింట్లు సాధించింది. 2046 పాయింట్లు సాధించిన దక్షిణ కొరియా మొదటి స్థానంలో నిలిచింది. చైనా, మెక్సికోలు వరుసగా .. రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. క్వార్టర్ ఫైనల్స్ లో భారత ఆర్చరీ జట్టు ఫ్రాన్స్ లేదా నెదర్లాండ్స్ జట్లతో తలపడుతుంది. వ్యక్తిగత మహిళల విలువిద్య విభాగంలో భారత ఆర్చర్లు అంకిత 11, భజన్ 22, దీపిక 23 వ ర్యాంకులు సాధించారు. పురుషుల వ్యక్తిగత ఆర్చరీ విభాగంలో మన దేశం నుంచి ధీరజ్ బొమ్మదేవర, తరుణ్ దీప్ రాయ్, ప్రవీణ్ జాదవ్ పతకం కోసం పోటీ పడుతున్నారు. కాగా ప్యారిస్ ఒలింపిక్ క్రీడల ప్రారంభ వేడుకలు రేపు రాత్రి 11 గంటలకు ప్రారంభమవుతాయి.

- ఎన్ ఎస్ డి

## ARVIND KEJRIWAL ARREST

ఢిల్లీ మద్యం విధానం కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని వచ్చే నెల 8వ తేదీ వరకు పొడిగిస్తూ ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ  ఫిర్యాదుతో కేజ్రీవాల్ కు ఎదురుదెబ్బ తగిలింది. తీహార్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేజ్రీవాల్ ను  కోర్టు ముందు హాజరుపరిచారు. ఈ నెల ప్రారంభంలో, ఇప్పుడు రద్దు చేయబడిన ఎక్సైజ్ పాలసీకి సంబంధించి ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన మనీ లాండరింగ్ కేసులో జూలై 12న కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ కుంభకోణానికి సంబంధించిన అవినీతి కేసులో సిబిఐ ఆయనను విడిగా అరెస్టు చేయడంతో ముఖ్యమంత్రి తీహార్ జైలులోనే నిర్బంధంలో ఉంటున్నారు.

- ఎన్ ఎస్ డి

## NEET- UG RESULT

The National Testing Agency (NTA) has released a revised result of NEET-UG 2024 today. The revised result has been declared after considering the correct option of a controversial physics question in the paper. An expert committee of IIT Delhi has recommended 4th option as the correct option for the controversial question. The students can check their revised score card on the NTA's official website. The Supreme Court, on Monday, had asked IIT Delhi to form an expert panel to give its opinion on the decision of the NTA to treat two options as the correct answers to a Physics question in the NEET-UG examination. Earlier, the Apex Court had dismissed appeals to cancel and re-administrate the NEET-UG 2024 examination. The apex court had said that there was no substantial evidence to indicate that systemic breaches had compromised the integrity of the examination.

## OLYMPICS-ARCHERY

India today started its Paris Olympics campaign on a bright note a day ahead of the Opening Ceremony with the women's team securing a fourth-place finish in the ranking

round to seal a spot in the quarterfinal stage. In the individual round, Ankita finished 11th, Bhajan got 22nd rank and Deepika finished 23rd. Team India scored 1983 points. Korea finished top of the standings with 2046 points with China stood at 2nd with 1996 points and Mexico finished at 3rd spots with 1986 points. In the quarterfinals, India will face the winner of the last-16 stage match between hosts France and the Netherlands. In the men's individual event, Dhiraj Bommadevara, Tarundeep Rai, and Pravin Jadhav will represent India. The ranking round rules provide all qualifiers with 72 arrows, with a target placed 70 meters away. The remaining stages of the event will be held from 28th of July to 4th of August. After the ranking rounds, the competition will shift to a matchplay phase. The Paris Olympics Opening Ceremony will be held tomorrow from 11 PM IST onwards.

**LS-UDYAM**

Micro, Small and Medium Enterprises Minister Jitan Ram Manjhi today informed the Lok Sabha that around two crore 77 lakh enterprises with employment over 18 crore have registered on the Udyam portal since 1st July 2020. In a written reply, he said of these over 49 thousand enterprises with employment of over three lakh de-registered or showed closure on the portal during the same period due to number of reasons.

**SC-LOK ADALAT**

Supreme Court judge Justice Sanjiv Khanna has said that Lok Adalats or the People's Courts are the backbone of our alternative dispute resolution mechanism. He added that Lok Adalats play a vital role in resolving disputes outside of traditional courtroom settings. In an exclusive interview with the Akashvani News, Justice Khanna encouraged litigants to participate in the upcoming Special Lok Adalat, scheduled from 29th of this month to 3rd of next month. He added that the Special Lok Adalat, to be held by the Supreme Court, will also offer remote participation via video conferencing. He emphasized that this initiative is aligned with the apex court's commitment to ensuring justice for all.

**RS-NUCLEAR**

The Government has said that 21 nuclear reactors with a total capacity of 15,300 Mega Watt, MW are at various stages of implementation. In a written reply in the Rajya Sabha, the Minister of State in Prime Minister Office Dr Jitendra Singh said the present installed nuclear power capacity in the country is 8180 MW, comprising of 24 nuclear power reactors. He said the present installed nuclear power capacity is set to increase to 22 thousand 480 MW by 2031-32. Replying to another question, the Minister said the installed nuclear power capacity in 2013-14 was 4780 MW. Dr Singh said the annual electricity generation from nuclear power plants has increased from 34,228 Million Units in 2013-14 to 47,971 Million Units in 2023-24.

**RS-JUDGES**

The Government today said the Judges’ strength of the High Courts was increased from 906 to 1114 in the last 10 years. In a written reply in the Rajya Sabha, Law and Justice Minister Arjun Ram Meghwal said the appointment of Judges of the Supreme Court and High Courts is made under the Constitution of India, which do not provide for reservation for any caste or class of persons. He said only those persons are appointed as Judges, who are recommended by the Supreme Court Collegium. <>**Parliament**

**REV. JAISHANKAR-LAOS VISIT**

External Affairs Minister Dr S Jaishankar today reached Vientiane, Laos for a three days visit to take part in the to participate in the Foreign Ministers' Meetings under the ASEAN union. Dr Jaishankar said through a social media post that he is looking forward to further deepening India's ties with ASEAN as India marks a decade of Act East Policy. The External Affairs Minister is also expected to hold bilateral meetings with his counterparts from other countries in Vientiane, on the margins of the ASEAN-related meetings. The External Affairs Ministry said that the visit underlines India's deep engagement and importance to the ASEAN-centred regional architecture along with its strong commitment to ASEAN unity, ASEAN centrality, the ASEAN Outlook on the Indo-Pacific (AOIP)and taking forward the ASEAN-India Comprehensive Strategic Partnership.

**RAJNATH DOVAL - VIETNAM**

Defence Minister Rajnath Singh today visited the Vietnam Embassy in New Delhi and paid tributes to General Secretary of the Central Committee of the Communist Party of Vietnam Nguyen Phu Trong, who passed away last week in Hanoi at the age of 80. National Security Adviser Ajit Doval attended the State funeral of Nguyen Phu Trong in Hanoi and conveyed India’s condolences personally to the Vietnamese President To Lam, Prime Minister Pham Minh Chinh and the bereaved family.

**ARVIND KEJRIWAL ARREST**

The Rouse Avenue Court in Delhi today extended the judicial custody of Delhi Chief Minister Arvind Kejriwal till 8th of August in connection with the excise policy case. Mr. Kejriwal faced the setback in the Central Bureau of Investigation's (CBI's) complaint in the case. He was produced before the court via video conference from Tihar Jail. Earlier, this month, the Supreme Court had granted interim bail to Mr. Kejriwal on 12th of July in the money laundering case filed by the Enforcement Directorate concerning the now-scrapped excise policy. However, the Chief Minister remained in Tihar jail as he was separately arrested by the CBI in a corruption case related to the alleged scam.

**LS-GADKARI NH**

Union Minister for Road Transport and Highways, Nitin Gadkari today informed that five expressways and 22 access controlled highways having a total length of nine thousand 860 kilometers have been taken up by National Highways Authority of India NHAI as greenfield corridors. In a written reply in the Lok Sabha today, Mr Gadkari said, the approved or estimated project cost of the expressways and access controlled highways is four lakh 19 thousand 130 crore rupees. He said 969 kilometers of National Highway projects were awarded in 2022-23 and 612 kilometers were awarded in 2023-24. The Minister said, his Ministry is making all efforts to expedite the process of awarding new National Highway projects. He said regular meetings are held with all concerned at various levels for the availability of necessary clearances and approvals and fulfillment of conditions precedent.

**REV EVE LS BUDGET DISCUSSION**

The Lok Sabha today resumed discussion on the Union Budget. Participating in the discussion, Charanjit Singh Channi of Congress alleged that the Budget has disappointed people. He questioned the relocation of Dr B R Ambadkar's statue in Parliament House. Mr Channi alleged that step motherly treatment has been given to Punjab in this Budget. He said, the budget has nothing for people of Punjab who were affected due to floods. He alleged that the Budget is intended to save the Government. Mr Channi also questioned the Government that why it has not increased the wages under MGNREGA. The House witnessed heated arguments between Congress MPs and treasury bench members over some of the remarks made by Mr Channi. Rebutting the allegations of bias against the budget, Sunil Tatkare of NCP said that maximum development in his state Maharashtra took place during the NDA regime. He said that it has been the tradition of the house to praise the good works of the government even by the opposition members but this time opposition is criticising the budget just for the sake of criticism. Calling the budget a Copy and Paste Budget Saugat Roy, MP from TMC alleged that it is the most divisive budget in the recent times. He claimed that many features of the budget are taken from the manifesto of congress party and the education loan scheme to the students is an exact copy of a West Bengal government scheme. He also raised the issue of stalling the dues of the West Bengal government by the central government. **Baijayant Panda of BJP termed the Union Budget as historic. He said, the budget is wide in scope and deep in addressing the reforms that are necessary to take the nation forward. He said, India has consistently remained the fastest growing economy in the world. Hibi Eden of Congress alleged that the budget has denied employment opportunities to the youth of the country. He claimed that the budget of MGNREGA has not been increased. The discussion on the Union Budget is underway**.